**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.05.2018.**

**మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్యా గారిని పరామర్శించిన పోలీస్ కమీషనర్**

ది.13.05.2018వ తేది విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారు, అనారోగ్యం కారణంగా బాద పడుతున్న విజయవాడ మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్యా గారిని పరామర్శించారు.

శ్రీమతి చెన్నుపాటి విద్యా గారు విజయవాడ పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన 'మహిళా మిత్ర'ను ఒక సామాజిక ఉద్యమంలా మహిళల్లో చైతన్యం తీసుకుని రావడంలో శ్రీమతి చెన్నుపాటి విద్యా వాసవ్య మహిళా మండలి ద్వారా ఎంతో కృషి చేశారన్నారు. అంతే కాకుండా మహిళా రక్షక్ బృందాలతో ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకుని, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుని అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు వారికి వాసవ్య మహిళా మండలి ద్వారా కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం మరియు భార్య భర్తల తగాదాలలో వచ్చు వారికి కూడా కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబాలను కలిపి ఇలాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపడుతూ పోలీస్ శాఖకు ఎంతో సహాకరిస్తున్న చెన్నుపాటి విద్యా గారు ఆరోగ్యం కుదిటపడాలని పోలీస్ కమీషనర్ గారు ఆకాంక్షించారు.

--- xx ---